# అనుబంధం

# క్రొత్త నిబంధనలోని "సంఘము" యొక్క ప్రతీకలు - దృష్టాంతములు

క్రొత్త నిబంధనలో - సంఘం అనేకమైన అలంకారాలతోను,[1] ఉపమానాలు, ప్రతీకలతోను నిరూపించబడింది. వీటిలో కొన్ని ఉదహరణాత్మకమైన వివరణలుగా ఉన్నా మరికొన్ని అసలైన అర్హతలుగా కన్పిస్తాయి. అందులో ఏ ఒక్కదానిని మరొక్కదానితో నొక్కి పలుకనక్కరలేదు. పైగా ప్రతి ఒక్కటి దేవుడు మనకు కావాలనుకున్న సంఘాన్ని గూర్చిన సంపూర్ణ చిత్రాన్నివ్వడానికి దోహదం చేస్తుంది.

అలంకారం, సమానతను లేక పోలికను తెలిపే ఒక ప్రతిపాదన. (వలె, పోలి అన్నవాటిని ఉపయోగించక వెల్లడిస్తుంది) ఉదాహరణకు ఎఫెసీ. 2:20-22, క్రీస్తు మూలరాయిగాను, క్రైస్తవులు ఒక మందిరం లేక కట్టడంగాను పిలువబడ్డారు.

ఉపమానం అంటే "వలె" లేక "పోలి" అనే పదాలను వినియోగించిన రూపకాలంకారమని చెప్పవచ్చు. "రాజ్యము పోలియున్నది" ప్రభువు మత్తయి 13లో మాటి మాటికి అన్నప్పుడు ఆయన ఉపమానాలను వినియోగించాడు.

దృష్టాంతం అనేది ఎక్కువగా సాదృశ్యమై ఉంటుంది. లేఖనాల్లో ఈలాటి పోలిక సంఘానికి దానిని వివరించడానికిని ఉపయోగించిన కథకు లేక భావనకు మధ్య సంబంధాన్ని సూచించడానికి ఉపయోగించబడింది.[2] ఉదాహరణకు, మత్తయి 13:24-30లో తన రాజ్యముయొక్క స్వభావాన్ని సూచించడానికి గాను పొలము అనే పదాన్ని ప్రభువైన యేసు ప్రయోగించాడు.

## దేవునికి సంబంధించి (21)

**1. దేవుని యాజక సమూహముగా**

1 పేతురు 2:9

"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు."

1 పేతురు 2:5

"యేసుక్రీస్తుద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలుల నర్పించుటకు పరిశుద్ధయాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు."

**2. దేవుని పరిశుద్ధ జనముగా**

1 పేతురు 2:9

"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు."

**3. దేవుని సొత్తయిన ప్రజలుగా**

1 పేతురు 2:9

"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు."

**4. దేవునిచే ఏర్పరచబడిన వంశముగా**

1 పేతురు 2:9

"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు."

**5. దేవుని పట్టణముగా**

ఎఫెసీ. 2:19

"కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులునైయుండక, పరిశుద్ధులతో

ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు."

**6. దేవుని కట్టడముగా**

ఎఫెసీ. 2:20–22

"క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాదిమీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడ **ఆత్మ**మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు."

**7. దేవుని పొలముగా**

1 కొరింథీ. 3:9

"మేము దేవుని జతపనివారమై యున్నాము; మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు."

**8. దేవుని నివాస స్థలముగా**

ఎఫెసీ. 2:19–22

"కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులునైయుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు. ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడ **ఆత్మ**మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడు చున్నారు."

**9. దేవుని కుమారులుగా**

1 యోహాను 3:1

"మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమనను గ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే. ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు."

1 యోహాను 3:2

"ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలి యుందుమని యెరుగుదుము."

**10. దేవుని యింటివారుగా (కుటుంబముగా)**

1 తిమోతి 3:14, 15

“శీఘ్రముగా నీయొద్దకు వత్తునని నిరీక్షించుచున్నాను; అయినను నేను ఆలస్యముచేసినయెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో, జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది.”

**11. దేవుని సంపూర్ణతగా**

కొలస్సీ. 1:19, 20

“ఆయనయందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తముచేత సంధిచేసి, ఆయనద్వారా సమస్తమును, అవి భూలోకమందున్న వైనను పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని ఆయనద్వారా తనతో సమాధాన పరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను.”

**12. దేవుని ఆలయముగా**

1 కొరింథీ. 3:16, 17

“మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని **ఆత్మ** మీలో నివసించు చున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు.”

**13. దేవుని స్వాస్థ్యముగా**

ఎఫెసీ. 1:18

“మరియు మీ మనోనేత్రములు వెలిగింపబడినందున, ఆయన మిమ్మును పిలిచిన పిలుపువల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్యమెట్టిదో.”

**14. దేవునిచే ఏర్పరచబడినవారుగా**

ఎఫెసీ. 1:4

“మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచు కొనెను.”

**15. దేవుని దత్త పుత్రులుగా**

ఎఫెసీ. 1:5

“తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తన

కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని ..."

**16. దేవుడు చేసిన పనిగా**

ఎఫెసీ. 2:10

"మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియైయున్నాము."

**17. దేవుని ప్రజలుగా**

1 పేతురు 2:10

"ఒకప్పుడు ప్రజగా ఉండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి; ఒకప్పుడు కనికరింపబడక యిప్పుడు కనికరింపబడినవారైతిరి."

**18. దేవుని వ్యవసాయముగా**

1 కొరింథీ. 3:7, 8

"కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనేగాని, నాటువానిలోనైనను నీళ్లుపోయు వానిలోనైనను ఏమియులేదు. నాటువాడును నీళ్లుపోయువాడును ఒక్కటే. ప్రతివాడు తాను చేసిన కష్టముకొలది జీతము పుచ్చుకొనును."

**19. దేవుని రాజ్యముగా**

ప్రకటన 1:6

"మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపములనుండి మనలను విడిపించినవానికి మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగును గాక, ఆమేన్. ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసెను."

**20. దేవుని మహిమలో పాలివారుగా**

1 థెస్స. 2:12

"తన రాజ్యమునకును మహిమకును మిమ్మును పిలుచుచున్న దేవునికి తగినట్టుగా మీరు నడుచుకొనవలెనని మేము మీలో ప్రతివానిని హెచ్చరించుచు, ధైర్యపరచుచు సాక్ష్యమిచ్చుచు, తండ్రి తన బిడ్డలయెడల నడచుకొనురీతిగా మీలో ప్రతివాని యెడల మేము నడుచుకొంటిమని మీకు తెలియును."

**21. దైవ సహవాసములో ప్రవేశించినవారుగా**

1 యోహాను 1:3

"మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచినదానిని

వినినదానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది."

2 కొరింథీ. 13:14
"ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక."

## క్రీస్తునకు సంబంధించి (18)

**22. క్రీస్తు యొక్క సంపూర్ణతగా**

ఎఫెసీ. 1:22, 23
"మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది."

**23. క్రీస్తు యొక్క మందగా**

యోహాను 10:11
"నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని; మంచి కాపరి గొఱ్ఱెలకొరకు తన ప్రాణము పెట్టును."

**24. క్రీస్తు యొక్క ఆత్మ సంబంధమైన శరీరంగా**

ఎఫెసీ. 1:22, 23
"మరియు సమస్తమును ఆయన పాదములక్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది."

**25. "ఒక్క" శరీరముగా**

1 కొరింథీ. 12:13
"ఏలాగనగా, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి."

ఎఫెసీ. 4:4
"శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపువిషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి."

ఎఫెసీ. 2:14-16

"ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకముచేసెను. ఇట్లు సంధిచేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు."

**26. క్రీస్తు అవయవములుగా**

1 కొరింథీ. 6:15

"మీ దేహములు క్రీస్తునకు అవయవములై యున్నవని మీరెరుగరా? నేను క్రీస్తుయొక్క అవయవములను తీసికొని వేశ్యయొక్క అవయవములుగా చేయుదునా? అదెంతమాత్రమును తగదు."

**27. క్రీస్తు శరీరమునకు శిరస్సుగా**

ఎఫెసీ. 5:23, 24

"క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను."

కొలస్సీ. 1:18

"సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను."

**28. క్రీస్తు యొక్క పెండ్లి కుమార్తెగా**

2 కొరింథీ. 11:2

"దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను; ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని."

ఎఫెసీ. 5:23

"క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడైయున్నాడు."

**29. క్రీస్తు యొద్దనుండి పత్రికగా**

2 కొరింథీ. 3:2, 3

"మా హృదయములమీద వ్రాయబడియుండి, మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరేకారా? రాతి పలకమీదగాని, సిరాతోగాని వ్రాయబడక, మెత్తని హృదయములు అను పలకలమీద జీవముగల దేవుని **ఆత్మతో**, మా పరిచర్యమూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయై యున్నారని మీరు తేటపరచబడుచున్నారు."

**30. క్రీస్తు యొక్క సువాసనగా**

2 కొరింథీ. 2:14

"మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనుపరచుచు ఆయనయందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము."

**31. యేసును ప్రభువుగా ఒప్పుకొనువారు**

రోమా 10:9, 10

"అదేమనగా – యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును."

**32. క్రీస్తు అనుచరులుగా**

మార్కు 9:41

"మీరు క్రీస్తువారని నా పేరట మీకు గిన్నెడు నీళ్లు త్రాగనిచ్చువాడు, తనకు రావలసిన ఫలము పోగొట్టుకొనడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."

**33. క్రీస్తు శిష్యులుగా**

అపొ. 11:26

"వారు కలిసి యొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి."

**34. క్రీస్తు సేవకులుగా**

1 కొరింథీ. 4:1

"ఈలాగున క్రీస్తు సేవకులమనియు, దేవుని మర్మముల విషయములో గృహనిర్వాహకులమనియు ప్రతి మనుష్యుడు మమ్మును భావింపవలెను."

**35. క్రీస్తు రాయబారులుగా[3]**

2 కొరింథీ. 5:20

"కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్లు మేము క్రీస్తుకు రాయబారులమై దేవునితో సమాధాన పడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొను చున్నాము."

**36. ఆయనయందు ఉన్నవారుగా**

1 యోహాను 2:27

"అయితే ఆయనవలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు బోధింపనక్కరలేదు; ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమే గాని అబద్ధము కాదు; అది అన్నిటినిగూర్చి మీకు బోధించుచున్న ప్రకారముగాను, ఆయన మీకు బోధించిన ప్రకారముగాని ఆయనలో మీరు నిలుచుచున్నారు."

**37. క్రీస్తుచే పంపబడినవారుగా**

మార్కు 16:15, 16

"మరియు – మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింప బడును."

**38. క్రీస్తు యొక్క సాక్షులుగా**

3 యోహాను 3

"నీవు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నావు గనుక సహోదరులు వచ్చి నీ సత్య ప్రవర్తననుగూర్చి సాక్ష్యము చెప్పగా విని బహుగా సంతోషించితిని."

3 యోహాను 6

"వారు నీ ప్రేమనుగూర్చి సంఘము ఎదుట సాక్ష్యమిచ్చిరి ... దేవునికి తగినట్టుగా నీవు వారిని సాగనంపిన యెడల నీకు యుక్తముగా ఉండును."

**39. ద్రాక్షావల్లి తీగెలుగా**

యోహాను 15:5

"ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు."

## పరిశుద్ధాత్మకు సంబంధించినవి (3)

**40. ఆత్మయొక్క నివాసము కలిగియున్నవారు**

1 కొరింథీ. 3:16

"మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని **ఆత్మ** మీలో నివసించు చున్నాడనియు మీరెరుగరా?"

**41. ఆత్మ మూలముగా జన్మించినవారు**

యోహాను 3:5

"యేసు ఇట్లనెను – ఒకడు నీటిమూలముగాను **ఆత్మ**మూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."

**42. పరిశుద్ధాత్మననుసరించి నడుచుకొనువారు**

రోమా 8:3, 4

"శరీరముననుసరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని పాప పరిహారము నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను."

## క్రైస్తవులకు సంబంధించి (61)

## *చేయబడిన అప్పగింతననుసరించి (33)*

**43. మార్గముగా**

అపొ. 9:1, 2

"సౌలు ఇంకను ప్రభువుయొక్క శిష్యులను బెదిరించుటయును హత్య చేయుటయును తనకు ప్రాణాధారమైనట్టు ప్రధానయాజకునియొద్దకు వెళ్లి యీ మార్గమందున్న పురుషులనైనను స్త్రీలనైనను కనుగొనినయెడల, వారిని బంధించి యెరూషలేమునకు తీసికొని వచ్చుటకు దమస్కులోని సమాజముల వారికి పత్రికలిమ్మని అడిగెను."

(అపొ. 19:9, 23; 22:4; 24:14, 22లను చూడుము.)

**44. లోకమునకు ఉప్పుగా**

మత్తయి 5:13

"మీరు లోకమునకు ఉప్పయి యున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు."

**45. స్తంభముగా, ఆధారముగా**

1 తిమోతి 3:14, 15

"శీఘ్రముగా నీయొద్దకు వత్తునని నిరీక్షించుచున్నాను; అయినను నేను ఆలస్యముచేసినయెడల దేవుని మందిరములో, అనగా జీవముగల దేవుని సంఘములో జనులేలాగు ప్రవర్తింపవలెనో అది నీకు తెలియవలెనని యీ సంగతులను నీకు వ్రాయుచున్నాను. ఆ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునై యున్నది."

**46. సాతానుకు విరోధంగా పోరాడువారుగా**

ఎఫెసీ. 6:12, 13

"ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధులగు లోక నాథులతోను, ఆకాశమండల మందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము. అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి."

**47. వెలుగుగా**

ఫిలిప్పీ. 2:14-16

"మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, సణుగులును సంశయములును మాని, సమస్త కార్యములను చేయుడి. అట్టి జనము మధ్యను మీరు జీవ వాక్యమును చేత పట్టుకొని, లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు. అందువలన నేను వ్యర్థముగా పరుగెత్తలేదనియు, నేను పడిన కష్టము నిష్ ప్రయోజనము కాలేదనియు క్రీస్తుదినమున నాకు అతిశయకారణము కలుగును."

(మత్తయి 5:14; అపో. 13:47; ఎఫెసీ. 5:8; 1 థెస్స. 5:5; 1 పేతురు 2:9లను కూడా చూడుము.)

**48. నమ్మకమైనవారుగా**

ఎఫెసీ. 1:1

"దేవుని చిత్తమువలన క్రీస్తుయేసు అపొస్తలుడైన పౌలు ఎఫెసులోనున్న పరిశుద్ధులును క్రీస్తుయేసునందు విశ్వాసులునైనవారికి శుభమని చెప్పి వ్రాయునది."

**49. నీతికి దాసులుగా**

రోమా 6:19

"మీ శరీర బలహీనతను బట్టి మనుష్య రీతిగా మాటలాడుచున్నాను; ఏమనగా అక్రమము చేయుటకై, అపవిత్రతకును అక్రమమునకును మీ అవయవములను దాసులుగా ఏలాగు అప్పగించితిరో, ఆలాగే పరిశుద్ధత కలుగుటకై యిప్పుడు మీ అవయవములను నీతికి దాసులుగా అప్పగించుడి."

**50. ఒకే విశ్వాసానికి బద్ధులుగా**

ఎఫెసీ. 4:5

"ప్రభువు ఒక్కడే, విశ్వాస మొక్కటే, బాప్తిస్మ మొక్కటే."

అపో. 6:7

"దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను; మరియు యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడిరి."

**51. వృద్ధి చెందుచున్న శరీరంగా**

ఎఫెసీ. 4:14-16

"అందువలన మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయ ములచేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తి తోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక, ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము. ఆయన శిరస్సయి యున్నాడు, ఆయననుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది.

**52. పొలములోని మంచి విత్తనముగా**

మత్తయి 13:24-30

"ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను, ఏమనగా - పరలోక రాజ్యము, తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది. మనుష్యులు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్యను గురుగులు విత్తిపోయెను. మొలకలు పెరిగి గింజపట్టినప్పుడు గురుగులు కూడ అగపడెను. అప్పుడు ఇంటి యజమానుని దాసులు అతని యొద్దకు వచ్చి - అయ్యా, నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తితివి గదా, అందులో గురుగులెక్కడనుండి వచ్చినవని అడిగిరి - ఇది శత్రువుచేసిన పని అని అతడు వారితో చెప్పగా, ఆ దాసులు - మేము వెళ్లి వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా?

అని అతనిని అడిగిరి. అందుకతడు – వద్దు; గురుగులను పెరుకుచుండగా, వాటితోకూడ ఒకవేళ గోధుమలను పెల్లగింతురు. కోతకాలమువరకు రెండిటిని కలిసి యెదుగనియ్యుడి; కోతకాలమందు గురుగులను ముందుగాకూర్చి వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి, గోధుమలను నా కొట్టులో చేర్చి పెట్టుడని కోతగాండ్రతో చెప్పుదుననెను.”

**53. ఆవగింజగా**

మత్తయి 13:31, 32

“ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను – పరలోకరాజ్యము, ఒకడు తీసికొని తన పొలములో విత్తిన ఆవగింజను పోలియున్నది. అది విత్తనము లన్నిటిలో చిన్నదేగాని పెరిగినప్పుడు కూర మొక్కలన్నిటిలో పెద్దదై ఆకాశపక్షులు వచ్చి దాని కొమ్మలయందు నివసించునంత చెట్టగును.”

**54. ముద్దలోని పులిపిండిగా**

మత్తయి 13:33

“ఆయన మరియొక ఉపమానము వారితో చెప్పెను – పరలోకరాజ్యము, ఒక స్త్రీ తీసికొని పిండి అంతయు పులిసి పొంగువరకు మూడు కుంచముల పిండిలో దాని పెట్టిన పుల్లని పిండిని పోలియున్నది.”

**55. గొప్ప వెలగల ముత్యముగా**

మత్తయి 13:45, 46

“మరియు పరలోకరాజ్యము, మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని, పోయి తనకు కలిగినదంతయు అమ్మి దాని కొనును.”

**56. రక్షకునిచే చల్లబడిన విత్తనాన్ని అంగీకరించినవారుగా**

మత్తయి 13:19–23

“ఎవడైనను రాజ్యమునుగూర్చిన వాక్యము వినియు గ్రహింపక యుండగా, దుష్టుడు వచ్చి వాని హృదయములో విత్తబడినదానిని యెత్తికొని పోవును; త్రోవప్రక్కను విత్తబడినవాడు వీడే. రాతి నేలను విత్తబడినవాడు వాక్యము విని వెంటనే సంతోషముతో దాని నంగీకరించువాడు. అయితే అతనిలో వేరు లేనందున అతడు కొంతకాలము నిలుచును గాని, వాక్యము నిమిత్తము శ్రమయైనను హింసయైనను కలుగగానే అభ్యంతర పడును. ముండ్లపొదలలో విత్తబడినవాడు వాక్యము వినువాడే గాని ఐహిక విచారమును ధనమోసమును ఆ వాక్యమును అణచివేయును గనుక వాడు నిష్ఫలుడవును. మంచినేలను విత్తబడినవాడు వాక్యము విని గ్రహించువాడు; అట్టి వారు సఫలులై యొకడు నూరంతలుగాను ఒకడు అరువదంతలుగాను ఒకడు

ముప్పదంతలు గాను ఫలించుననెను.”

**57. ప్రభువు యొక్క ద్రాక్ష తోటగా**

మత్తయి 20:1–16

“ఏలాగనగా – పరలోకరాజ్యము ఒక యింటి యజమానుని పోలియున్నది. అతడు తన ద్రాక్షతోటలో పనివారిని కూలికి పెట్టుకొనుటకు ప్రొద్దున బయలుదేరి దినమునకు ఒక దేనారము చొప్పున పనివారితో ఒడబడి తన ద్రాక్షతోటలోనికి వారిని పంపెను. తరువాత అతడు దాదాపు తొమ్మిది గంటలకు వెళ్లి సంత వీధిలో ఊరక నిలిచియున్న మరికొందరిని చూచి మీరును నా ద్రాక్షతోటలోనికి వెళ్లుడి, యేమి న్యాయమో అది మీకిత్తునని వారితో చెప్పగా వారును వెళ్లిరి. దాదాపు పండ్రెండు గంటలకును, మూడు గంటలకును, అతడు మరల వెళ్లి ఆలాగే చేసెను. తిరిగి దాదాపు అయిదు గంటలకు వెళ్లి, మరి కొందరు నిలిచి యుండగా చూచి – ఇక్కడ దినమంతయు మీరెందుకు ఊరకనే నిలిచియున్నారని వారిని అడుగగా వారు ఎవడును మమ్మును కూలికి పెట్టుకొనలేదనిరి. అందుకతడు – మీరును నా ద్రాక్ష తోటలోనికి వెళ్లుడనెను. సాయంకాలమైనప్పుడు ఆ ద్రాక్షతోట యజమానుడు తన గృహ నిర్వాహకుని చూచి పనివారిని పిలిచి, చివర వచ్చినవారు మొదలుకొని మొదట వచ్చినవారివరకు వారికి కూలి ఇమ్మని చెప్పెను. దాదాపు అయిదు గంటలకు కూలికి కుదిరిన వారు వచ్చి ఒక్కొక్క దేనారముచొప్పున తీసికొనిరి. మొదటి వారు వచ్చి తమకు ఎక్కువ దొరకుననుకొనిరి గాని వారికిని ఒక్కొక్క దేనారము చొప్పుననే దొరకెను. వారది తీసికొని – చివర వచ్చిన వీరు ఒక్క గంట మాత్రమే పనిచేసినను, పగలంతయు కష్టపడి యెండబాధ సహించిన మాతో వారిని సమానము చేసితివే అని ఆ యింటి యజమానునిమీద సణుగుకొనిరి. అందుకతడు వారిలో ఒకని చూచి – స్నేహితుడా, నేను నీకు అన్యాయము చేయలేదే; నీవు నాయొద్ద ఒక దేనారమునకు ఒడబడలేదా? నీ సొమ్ము నీవు తీసికొని పొమ్ము; నీ కిచ్చినట్టే కడపట వచ్చిన వీరికిచ్చుటకును నాకిష్టమైనది; నాకిష్టమువచ్చినట్టు నా సొంత సొమ్ముతో చేయుట న్యాయము కాదా? నేను మంచివాడనైనందున నీకు కడుపుమంటగా ఉన్నదా అని చెప్పెను. ఈ ప్రకారమే కడపటివారు మొదటివారగుదురు, మొదటివారు కడపటి వారగుదురు.”

**58. ప్రభువుయొక్క ఆహ్వానాన్ని స్వీకరించినవారుగా**

మత్తయి 22:2–14

“పరలోకరాజ్యము తన కుమారునికి పెండ్లి విందుచేసిన యొక రాజును పోలియున్నది. ఆ పెండ్లి విందుకు పిలువబడిన వారిని రప్పించుటకు అతడు తన దాసులను పంపినప్పుడు వారు రానొల్లక పోయిరి. కాగా అతడు – ఇదిగో నా విందు సిద్ధపరచియున్నాను; ఎద్దులును క్రొవ్విన పశువులును వధింపబడినవి;

అంతయు సిద్ధముగా ఉన్నది; పెండ్లి విందుకు రండని పిలువబడినవారితో చెప్పుడని వేరే దాసులను పంపెను గాని వారు లక్ష్యము చేయక, ఒకడు తన పొలమునకును మరియొకడు తన వర్తకమునకును వెళ్లిరి. తక్కినవారు అతని దాసులను పట్టుకొని అవమానపరచి చంపిరి. కాబట్టి రాజు కోపపడి తన దండ్లను పంపి ఆ నరహంతకులను సంహరించి, వారి పట్టణము తగలబెట్టించెను. అప్పుడతడు – పెండ్లి విందు సిద్ధముగా ఉన్నది గాని పిలువబడినవారు పాత్రులు కారు. గనుక రాజమార్గములకు పోయి మీకు కనబడువారినందరిని పెండ్లి విందుకు పిలువుడని తన దాసులతో చెప్పెను. ఆ దాసులు రాజమార్గములకు పోయి చెడ్డవారినేమి మంచివారినేమి తమకు కనబడినవారి నందరిని పోగుచేసిరి గనుక విందుకు వచ్చినవారితో ఆ పెండ్లి శాల నిండెను. రాజు కూర్చున్నవారిని చూడ లోపలికి వచ్చి, అక్కడ పెండ్లివస్త్రము ధరించుకొనని యొకని చూచి – స్నేహితుడా, పెండ్లి వస్త్రము లేక ఇక్కడి కేలాగు వచ్చితివని అడుగగా వాడు మౌనియై యుండెను. అంతట రాజు – వీని కాళ్లు చేతులు కట్టి వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి; అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండునని పరిచారకులతో చెప్పెను. కాగా పిలువబడినవారు అనేకులు, ఏర్పరచబడినవారు కొందరే అని చెప్పెను.”

ప్రకటన 22:17
“ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను; దప్పి గొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము.”

**59. సిద్ధపడిన కన్యకలుగా**

మత్తయి 25:1-13
“పరలోకరాజ్యము, తమ దీవిటీలు పట్టుకొని పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు బయలుదేరిన పదిమంది కన్యకలను పోలియున్నది. వీరిలో అయిదుగురు బుద్ధిలేని వారు, అయిదుగురు బుద్ధిగలవారు. బుద్ధిలేనివారు తమ దివిటీలు పట్టుకొని తమతో కూడ నూనె తీసికొనిపోలేదు. బుద్ధిగలవారు తమ దీవిటీలతో కూడ సిద్దెలలో నూనె తీసికొనిపోయిరి. పెండ్లికుమారుడు ఆలస్యము చేయగా వారందరు కునికి నిద్రించుచుండిరి. అర్ధరాత్రివేళ – ఇదిగో పెండ్లికుమారుడు, అతనిని ఎదుర్కొన రండి అను కేక వినబడెను. అప్పుడు ఆ కన్యకలందరు లేచి తమ దివిటీలను చక్కపరచిరి గాని బుద్ధిలేని ఆ కన్యకలు – మా దివిటీలు ఆరిపోవుచున్నవి గనుక మీ నూనెలో కొంచెము మాకియ్యుడని బుద్ధిగలవారి నడిగిరి. అందుకు బుద్ధిగల కన్యకలు మాకును మీకును ఇది చాలదేమో, మీరు అమ్మువారియొద్దకు పోయి కొనుక్కొనుడని చెప్పిరి. వారు కొనబోవు చుండగా పెండ్లి కుమారుడు వచ్చెను, అప్పుడు సిద్ధపడి యున్నవారు అతనితో కూడ

పెండ్లి విందుకు లోపలికి పోయిరి; అంతట తలుపు వేయబడెను. ఆ తరువాత తక్కిన కన్యకలు వచ్చి – అయ్యా, అయ్యా, మాకు తలుపు తీయుమని అడుగగా అతడు – మిమ్ము నెరుగనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. ఆ దినమైనను గడియయైనను మీకు తెలియదు గనుక మెలకువగా ఉండుడి."

2 కొరింథీ. 11:2
"దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగి యున్నాను; ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని, మిమ్మును ప్రధానము చేసితిని గాని."

## 60. వాక్యమును అంగీకరించినవారుగా

అపొ. 2:41
"కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి."

## 61. నీటి ద్వారా రక్షింపబడినవారుగా

1 పేతురు 3:21, 22
"దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే. ఆయన పరలోక మునకు వెళ్లి దూతలమీదను అధికారులమీదను శక్తులమీదను అధికారము పొందినవాడై దేవుని కుడి పార్శ్వమున ఉన్నాడు."

ఎఫెసీ. 5:26
"పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడుతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దాని కొరకు తన్ను తాను అప్పగించు కొనెను."

తీతు 3:5
"మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను."

హెబ్రీ. 10:22
"మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునై యుండి, విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము."

**62. పులియని పిండిగా**

1 కొరింథీ. 5:7
"మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను."

**63. ప్రభువునకు సజీవ యాగంగా**

రోమా 12:1
"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది."

**64. ప్రభువు బల్లలో పాలుగలవారుగా**

1 కొరింథీ. 10:21
"మీరు ప్రభువు పాత్రలోనిది దయ్యముల పాత్రలోనిది కూడ త్రాగనేరరు; ప్రభువు బల్లమీద ఉన్న దానిలోను దయ్యముల బల్లమీద ఉన్న దానిలోను కూడ పాలుపొంద నేరరు."

**65. ఒకే రొట్టెలో పాలుగలవారుగా**

1 కొరింథీ. 10:16, 17
"మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలుపుచ్చుకొనుటయేగదా? మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయేగదా? మనమందరము ఆ యొకటే రొట్టెలో పాలుపుచ్చు కొనుచున్నాము; రొట్టె యొక్కటే గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము."

**66. ప్రభువు పాత్రలో పాలుగలవారుగా**

1 కొరింథీ. 10:16
"మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలుపుచ్చుకొనుటయేగదా? మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయేగదా?

1 కొరింథీ. 10:21
"మీరు ప్రభువు పాత్రలోనిది దయ్యముల పాత్రలోనిది కూడ త్రాగనేరరు; ప్రభువు బల్లమీద ఉన్నదానిలోను దయ్యముల బల్లమీద ఉన్న దానిలోను కూడ పాలుపొంద నేరరు."

1 కొరింథీ. 11:27
"కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును."

**67. ఆత్మ సంబంధమైన వస్త్రమును ధరించుకొన్నవారుగా**
గలతీ. 3:27
"క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు."

కొలస్సీ. 3:8-11
"ఇప్పుడైతే మీరు, కోపము, ఆగ్రహము, దుష్టత్వము, దూషణ, మీనోట బూతులు అను వీటినన్నిటిని విసర్జించుడి. ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి; ఏలయనగా ప్రాచీనస్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతనపరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు. ఇట్టివారిలో గ్రీసుదేశస్థుడని యూదుడని భేదము లేదు; సున్నతి పొందుటయని సున్నతి పొందకపోవుటయని భేదము లేదు; పరదేశియని సిథియనుడని దాసుడని స్వతంత్రుడని లేదుగాని, క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు."

(రోమా 13:12-14; ఎఫెసీ. 4:22-24; 6:12-20; 1 థెస్స. 5:5-8లను కూడా చూడుము.)

**68. తమ వస్త్రములను అపవిత్రపరచుకొనినవారుగా**
ప్రకటన 3:4
"అయితే తమ వస్త్రములను అపవిత్రపరచుకొనిన కొందరు సార్దీస్‌లో నీయొద్ద ఉన్నారు. వారు అర్హులు గనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతోకూడ సంచరించెదరు."

**69. ప్రభువును తమ హృదయాల్లోనికి అతిథిగా ఆహ్వానించి ఆయనను విందు ప్రధానిగా ఉండనిచ్చువారుగా**
ప్రకటన 3:20
"ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము

విని తలుపుతీసిన యెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదము."

**70. క్రీస్తునందున్న వారందరితో సమానంగా ఉండువారుగా**

యాకోబు 2:1-5

"నా సహోదరులారా, మహిమాస్వరూపియగు మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన విశ్వాస విషయములో మోమాటముగలవారై యుండకుడి. ఏలాగనగా బంగారు ఉంగరము పెట్టుకొని ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన యొకడు మీ సమాజమందిరములోనికి వచ్చినప్పుడు, మురికి బట్టలు కట్టుకొనిన దరిద్రుడును లోపలికి వచ్చినయెడల మీరు ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన వానిని చూచి సన్మానించి – నీవిక్కడ మంచి స్థలమందు కూర్చుండుమని చెప్పి, ఆ దరిద్రునితో – నీవక్కడ నిలువుము, లేక ఇక్కడ నా పాదపీఠమునకు దిగువను కూర్చుండుమని చెప్పిన యెడల మీ మనస్సులలో భేదములు పెట్టుకొని మీరు దురాలోచనతో విమర్శచేసినవారగుదురు కారా? నా ప్రియ సహోదరులారా, ఆలకించుడి; ఈ లోక విషయములో దరిద్రులైనవారిని విశ్వాసమందు భాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించువారికి తాను వాగ్దానము చేసిన రాజ్యమునకు వారసులుగాను ఉండుటకు దేవుడేర్పరచుకొనలేదా?"

గలతీ. 3:28

"ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు."

**71. ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకొన జూచువారుగా**

ఎఫెసీ. 4:1-3

"కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత **ఆత్మ** కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను."

**72. క్రీస్తునొద్దకు వచ్చిన వారుగా**

మత్తయి 11:28, 29

"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును."

## 73. క్రీస్తుతో ఐక్యతలో ప్రవేశించినవారుగా

రోమా 6:3

"క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?"

రోమా 6:4

"కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్ట బడితిమి."

## 74. క్రీస్తుతో ఐక్యతలో జీవించువారుగా

రోమా 6:8

"మనము క్రీస్తుతోకూడ చనిపోయిన యెడల, మృతులలోనుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణమునకు ఇకను ఆయనమీద ప్రభుత్వము లేదనియు ఎరిగి, ఆయనతో కూడ జీవించుదుమని నమ్ముచున్నాము."

రోమా 8:17

"మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడి వారసులము."

గలతీ. 2:20

"నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నే నిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించు కొనిన దేవుని కుమారునియందలి విశ్వాసమువలన జీవించుచున్నాను."

ఎఫెసీ. 2:5

"అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి, మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతోకూడ బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడి యున్నారు."

కొలస్సీ. 3:3

"పైనున్న వాటిమీదనే గాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టు కొనకుడి; ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది."

**75. ఎల్లప్పుడు ఎదిగే కట్టడంగా**

ఎఫెసీ. 2:21, 22

"ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడ ఆత్మ మూలముగా దేవునికి నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు."

## *పొందిన ఆశీర్వాదములకు సంబంధించి (7)*

**76. విమోచింపబడినవారుగా**

ఎఫెసీ. 1:7, 8ఎ

"దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది."

**77. క్షమింపబడినవారుగా**

ఎఫెసీ. 1:7, 8ఎ

"దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది."

**78. నీతిమంతులుగా తీర్చబడినవారుగా**

రోమా 3:23, 24

"ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్ముువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడు చున్నారు."

రోమా 5:1

"కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము."

**79. సమాధాన పరచబడినవారుగా**

2 కొరింథీ. 5:18, 19

"సమస్తమును దేవునివలననైనవి; ఆయన మనలను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధానవాక్యమును

మాకు అప్పగించెను."

**80. రక్తముతో కడుగబడినవారుగా**

అపో. 22:16

"గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని చెప్పెను."

**81. జీవమును పొందినవారుగా**

అపో. 11:18

"వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక – అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి."

1 యోహాను 5:13

"దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను."

**82. తండ్రిని కుమారుని అంగీకరించినవారుగా**

1 యోహాను 2:24

"అయితే మీరు మొదటనుండి దేనిని వింటిరో అది మీలో నిలువనియ్యుడి; మీరు మొదటినుండి వినినది మీలో నిలిచినయెడల, మీరుకూడ కుమారుని యందును తండ్రియందును నిలుతురు."

## *ఇవ్వబడిన స్థితికి సంబంధించి (21)*

**83. యాత్రికులుగా**

1 పేతురు 1:1, 2

"యేసు క్రీస్తు అపొస్తలుడైన పేతురు, తండ్రియైన దేవుని భవిష్యద్ జ్ఞానమును బట్టి, ఆత్మవలని పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తమువలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడినవారికి, అనగా పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ అను దేశములయందు చెదరిన వారిలో చేరిన యాత్రికులకు శుభమని చెప్పి వ్రాయునది. మీకు కృపయు సమాధానమును విస్తరిల్లునుగాక."

**84. ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలుగా**

గలతీ. 6:16

"ఈ పద్ధతిచొప్పున నడచుకొను వారికందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు

సమాధానమును కృపయు కలుగును గాక."

**85. నూతన సృష్టిగా**

2 కొరింథీ. 5:17

"కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను."

**86. సజీవమైన రాళ్లుగా**

1 పేతురు 2:5

"యేసుక్రీస్తుద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలుల ర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు."

**87. ఒలీవ చెట్టుగా**

రోమా 11:17-21

"అయితే కొమ్మలలో కొన్ని విరిచివేయబడి, అడవి ఒలీవ కొమ్మవై యున్న నీవు వాటిమధ్యన అంటుకట్టబడి, ఒలీవచెట్టుయొక్క సారవంతమైన వేరులో వాటితో కలిసి పాలుపొందిన యెడల, ఆ కొమ్మలపైన నీవు అతిశయింపకుము. నీవు అతిశయించితివా, వేరు నిన్ను భరించుచున్నది గాని నీవు వేరును భరించుట లేదు. అందుకు – నేను అంటుకట్టబడు నిమిత్తము కొమ్మలు విరిచివేయబడినవని నీవు చెప్పుదువు. మంచిది; వారు అవిశ్వాసమునుబట్టి విరిచివేయబడిరి, నీవైతే విశ్వాసమునుబట్టి నిలిచియున్నావు; గర్వింపక భయపడుము; దేవుడు స్వాభావికమైన కొమ్మలను విడిచిపెట్టని యెడల నిన్నును విడిచిపెట్టడు."

**88. పరలోకపు పౌరులుగా**

ఫిలిప్పీ. 3:20, 21

"మన పౌరస్థితి పరలోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోబరచుకొన జాలిన శక్తినిబట్టి ఆయన మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును."

**89. పరదేశులుగా**

హెబ్రీ. 11:13

"వీరందరు ఆ వాగ్దానముల ఫలము అనుభవింపక పోయినను, దూరమునుండి చూచి వందనముచేసి, తాము భూమిమీద పరదేశులమును యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని, విశ్వాసముగలవారై మృతినొందిరి."

1 పేతురు 2:11
"ప్రియులారా, మీరు పరదేశులును యాత్రికులునై యున్నారు గనుక ఆత్మకు విరోధముగా పోరాడు శరీరాశలను విసర్జించుడి."

**90. ఆయా దేశాల్లో చెదరియున్నవారుగా**

యాకోబు 1:1
"దేవుని యొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడైన యాకోబు అన్యదేశములయందు చెదరియున్న పండ్రెండు గోత్రములవారికి శుభమని చెప్పి వ్రాయునది."

**91. బండమీద కట్టబడిన కట్టడంగా**

మత్తయి 16:18
"మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోకద్వారములు దానియెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను."

**92. అబ్రాహాము పిల్లలుగా**

గలతీ. 3:29
"మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమై యుండి వాగ్దానప్రకారము వారసులైయున్నారు."

**93. పండ్రెండు గోత్రాలుగా**

యాకోబు 1:1
"దేవుని యొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడైన యాకోబు అన్యదేశములయందు చెదరియున్న పండ్రెండు గోత్రములవారికి శుభమని చెప్పి వ్రాయునది."

**94. నిజమైన సున్నతి సంబంధులుగా**

ఫిలిప్పీ. 3:3
"ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క ఆత్మవలన ఆరాధించుచు, క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము."

**95. ప్రథమ ఫలములుగా**

యాకోబు 1:18
"ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను."

ప్రకటన 14:4

"వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగనివారునైయుండి, గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు; వీరు దేవుని కొరకును గొఱ్ఱెపిల్లకొరకును ప్రథమఫలముగా ఉండుటకై మనుష్యులలోనుండి కొనబడినవారు."

**96. ఒక్క నూతన పురుషునిగా**

ఎఫెసీ. 2:14

"ఆయన మన సమాధానమైయుండి మీకును, మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను."

**97. పరిశుద్ధపరచబడినవారుగా**

1 కొరింథీ. 1:1, 2

"దేవుని చిత్తమువలన యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడుగా నుండుటకు పిలువబడిన పౌలును, సహోదరుడైన సొస్తెనేసును కొరింథులోనున్న దేవుని సంఘమునకు, అనగా క్రీస్తుయేసునందు పరిశుద్ధపరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారికిని, వారికిని మనకును ప్రభువుగా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రతిస్థలములో ప్రార్థించువారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది."

**98. స్నేహితులుగా**

3 యోహాను 14

"శీఘ్రముగా నిన్ను చూడ నిరీక్షించుచున్నాను; అప్పుడు ముఖాముఖిగా మాటలాడు కొనెదము. నీకు సమాధానము కలుగును గాక. మన స్నేహితులు నీకు వందనములు చెప్పుచున్నారు. నీ యొద్దనున్న స్నేహితులకు పేరు పేరు వరుసను వందనములు చెప్పుము."

**99. సహోదరులుగా**

1 పేతురు 2:17

"అందరిని సన్మానించుడి, సహోదరులను ప్రేమించుడి, దేవునికి భయపడుడి, రాజును సన్మానించుడి."

**100. ఏర్పరచబడిన అమ్మగారిగా**

2 యోహాను 1–3

"పెద్దనైన నేను, ఏర్పరచబడినదైన అమ్మగారికిని ఆమె పిల్లలకును శుభమని చెప్పి వ్రాయునది. నేనును, నేను మాత్రమే గాక సత్యము ఎరిగినవారందరును

మనలో నిలుచుచు మనతో ఎల్లప్పుడు ఉండు సత్యమునుబట్టి మిమ్మును నిజముగా ప్రేమించుచున్నాము. సత్య ప్రేమలు మనయందుండగా తండ్రియైన దేవుని యొద్దనుండియు, తండ్రియొక్క కుమారుడగు యేసుక్రీస్తునొద్దనుండియు కృపయు కనికరమును సమాధానమును మనకు తోడగును.”

**101. చేపలు పట్టు వలగా**

మత్తయి 13:47–50

“మరియు పరలోకరాజ్యము, సముద్రములో వేయబడి నానావిధములైన చేపలను పట్టిన వలను పోలియున్నది. అది నిండినప్పుడు దానిని దరికి లాగి, కూర్చుండి మంచివాటిని గంపలలో చేర్చి చెడ్డవాటిని బయట పారవేయుదురు. ఆలాగే యుగసమాప్తియందు జరుగును. దేవదూతలు వచ్చి నీతిమంతులలోనుండి దుష్టులను వేరుపరచి వీరిని అగ్ని గుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లుకొరుకుటయును ఉండును.”

**102. తండ్రిచే నాటబడిన మొక్కగా**

మత్తయి 15:13

“ఆయన పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగింపబడును.”

**103. సమాధానమను బంధముచే అతుకబడినవారుగా**

ఎఫెసీ. 4:1–3

“కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను.”

---

సూచనలు

[1]క్రొత్త నిబంధనలోని సంఘానికిగాను ఉపయోగింపబడిన అలంకారాల, మరియు ప్రతీకల ఈ కూర్పుకు నేను ప్రత్యేకంగా Paul S. Minearకు రుణపడియున్నాను. ఆయన కూర్పులోని ప్రతి పాయింటుతో నేను ఏకీభవించలేదు, కాని ఈ అంశం మీద ఆయన రచన చాల సహాయకరమైన రెఫరెన్సుగా ఉంది. ఈ అంశం మీద యింకా లోతుగా పఠించగోరిన వారికి ఈ దృష్టితో అది సిఫారసు చేయబడుతుంది. *Images of the Church in the New Testament*కు Paul S. Minearను చూడు (Philadelphia: Westminster Press, 1960). [2]“Images of the church in the New Testament” లో Paul S. Minear తన జాబితాలో – దోనెయొక్క కల్పన, పితరులు, నిర్గమము, దావీదు గృహము, శేషము, ఏలుచున్న గొర్రెపిల్ల, పరిశుద్ధ పట్టణం, పండుగలు, కడపటి ఆదాము, మనుష్య కుమారుడు, సబ్బాతు విశ్రాంతి, వచ్చుచున్న యుగము, జీవ వృక్షము, మరియు మెస్సీయా యొక్క తల్లి అనేవాటిని చేర్చాడు. అయితే బహిర్గతంగా గాని, అంతర్గతంగా గాని సంఘం కొరకు క్రొత్త నిబంధన రచయితలు ఈ ప్రతీకలు వినియోగించినట్టు నేను కనుగొనలేదు. తాను ఉపయోగించిన కొన్ని రూప చిత్రాలు యితర రూప చిత్రాలయొక్క నకలులుగా ఉన్నట్టును నేను కనుగొన్నాను; అందువలన, నేను వీటిని వేరుగా సూచింపలేదు. ఈ క్రిందివాటిని నేను నకలుగా

తలంచుచున్నాను: “శరీరము మరియు రక్తము” – పాత్రలో పాలుపుచ్చుకొనే వారికి నకలుగాను, “ఆత్మ సంబంధమైన శరీరము” క్రీస్తు యొక్క ఆత్మ సంబంధమైన శరీరమునకు నకలుగాను ఉన్నాయి. అతడు సూచించిన కొన్ని ప్రతీకలు సంఘానికంటే ఎక్కువగా క్రీస్తుకు చెందుతాయి. అతని రెఫరెన్సులను నేను “సంఘమునకు శిరస్సు మరియు కాస్మిక్ స్పిరిట్స్‌కు శిరస్సు” అనే వరుసలో ఉంచుతాను. [3]సాధారణంగా సంఘానికి సంబంధించిన దానికంటె, ఈ లేఖన భాగము అపొస్తులులను సూచించేదైయుంది. ఆనాడు అపొస్తులులు ఏమైయున్నారో, నేడు సంఘం అదే అయ్యున్నది. ఈ సంగతిని మనస్సులో నిలుపుకున్నంత కాలం దైవ ప్రేరేపితులగు అపొస్తులులచే యివ్వబడిన సందేశాన్నే సంఘం లోకానికి తెలియజేయడానికి నిలిచి ఉంటుంది.